వీడ్కోలు సందడి

శెనార్తి మీడియా,శంకరపట్నం : కేశవపట్నం మోడల్ స్కూల్‌లో ఆనందోత్సవం పేరుతో పదో తరగతి, ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం శనివారం నిర్వహించారు. 9వ తరగతి, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ వి. సరిత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.

సైన్స్ తోనే మానవ మనుగడ

- సరస్వతి హైస్కూల్ హెచ్ఎం ఉప్పల శ్రీనివాస్

శెనార్తి మీడియా, రామడుగు : సైన్స్ తోనే మానవ మనుగడ సాధ్యమని సరస్వతి హైస్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో శనివారం నేషనల్ సైన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, టీచర్స్ సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ పాత్ర మరువలేనిదని, బయాలజీ, మ్యాథమేటిక్స్, ఫిజిక్స్ మాత్రమే సైన్స్ కాదని, సృష్టిలో ప్రతిదీ సైన్స్ తోనే ముడిపడి ఉందనే వాస్తవాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. ప్రకృతిలో జరుగుతున్న ప్రతి విషయం వెనుక శాస్త్రీయత దాగి ఉంటుందనేది పరిశీలన, ప్రయోగాల ద్వారానే నిరూపించవచ్చన్నారు. రామన్ ఎఫెక్ట్ భారతదేశానికి ఎంతో మంచి పేరును తీసుకువచ్చిందని, ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో చదివితే ఎన్నో కొత్త ఆవిష్కరణలకు బీజం పడుతుందన్నారు. నోబెల్ ప్రైజ్ సాధించిన రామన్ మన దేశానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థులు ప్రదర్శనకు ఉంచిన మోడల్స్ను పరిశీలించి ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ కోకరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ పాల్గొన్నారు.

పక్షుల సంరక్షణపై అవగాహన పెంచాలి

- ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ సువర్ణ
- మంచిర్యాలలో కవ్వాల్ బర్డ్ ఫెస్టివల్

శెనార్తి మీడియా, మంచిర్యాల:

పక్షులు జీవవైవిధ్యంతో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ మానవాళికి మేలు చేస్తున్నాయని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ సువర్ణ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అటవీ శాఖ, వరల్డ్ వైల్డ్‌లైఫ్ ఫండ్, నేచర్ కన్జర్వేషన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కవ్వాల్ బర్డ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సువర్ణ మాట్లాడుతూ పక్షుల ప్రాముఖ్యత ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, బర్డ్ ఫెస్టివల్ వర్క్ షాప్‌లు దోహదపడుతాయని తెలిపారు. పక్షుల సంరక్షణ అలవాటుగా మార్చుకోవాలని, పతంగుల మాంజా దారం వల్ల ఎన్నో పక్షులు చనిపోతున్నాయని, కొన్ని రకాల పక్షులు వేటగాళ్ల బారిన పడి అంతరించిపోతున్నాయని తెలిపారు. సలీం అలీ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సర్వే నిర్వహించి పక్షలపై పుస్తకం రూపొందించారని, మన రాష్ట్రంలో కవ్వాల్ ప్రాంతంపై పరిశోధించాలని అన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని అడవుల్లో అనేక రకాల పక్షిజాతులు జీవిస్తున్నాయని తెలి పారు. అనంతరం కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లో సంచరించే వివిధ రకాల పక్షులతో కూడిన కరపత్రం ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో కవ్వాల్ టైగర్ రిజ ర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం, సీసీఎఫ్ శరవణన్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల అటవీ శాఖ అధికారులు శివ్ ఆశిష్ సింగ్, నీరజ్‌కుమార్, డాక్టర్ శాంతారామ్, వెబ్ లాండ్స్ ఎక్స్‌ఫర్ట్ డాక్టర్ గుజ్జా భిక్షం, బర్డ్స్ మైగ్రేషన్ స్టడీస్ ప్రముఖులు డాక్టర్ సాతియా సెల్వ, ఎఫ్‌డీవో సర్వేశ్వర్‌రావు, అటవీ కళాశాల(ములుగు) విద్యార్థులు, జిల్లాలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

శెనార్తి మీడియా, కరీంనగర్: కరీంనగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మార్చి 3 నుండి ప్రారంభమయ్యే కౌంటింగ్ కోసం మైక్రో అబ్జర్వర్లు, సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్ కోసం 21 టేబుళ్లు, టీచర్స్ ఎమ్మెల్సీ ఓట్ల కోసం 14 టేబుళ్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్, సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉన్నందున, సిబ్బంది మూడు షిఫ్టులుగా విధులు నిర్వహిస్తారని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన పిజియన్ బాక్స్‌లు, సీసీ కెమెరాలను పరిశీలించిన ఆమె, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

శెనార్తి మీడియా, మంచిర్యాల :

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమా ర్ దీపక్ అన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో నీ టిపారుదల శాఖ ఏఈలు, డివిజన్, మండల పంచాయతీ అధికారులతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప రిశీలన, ఆస్తి పన్ను వసూలు, పారిశుద్ధ్య నిర్వహణ, మొక్కల పరిరక్షణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ఆస్తి పన్ను బకాయిలను 100 శాతం వసూలుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవిలో తాగునీటి సమస్యల లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

ఈ నెల 5 నుంచి 25 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్యలతో కలిసి ముఖ్య పర్యవేక్షకులు, అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

నిరుద్యోగుల ఉపాధి కల్పనకు కృషి

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాల కల్ప నకు అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద 18 రకాల ట్రేడ్‌లలో శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ పథకం కింద అందిన దరఖాస్తులను ఎల్–1 స్థాయిలో మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. భవన నిర్మాణ రంగం, పెయింటింగ్, ఎలక్ట్రీషియన్, కార్పెంటర్, ప్లంబింగ్, మోటార్ సైకిల్ మరమ్మతు వంటి వాటిపై శిక్షణ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో కిషన్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్‌రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తంనాయక్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి పాల్గొన్నారు

ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

శెనార్తి మీడియా, మంచిర్యాల : జిల్లాలో ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉర్దూ అకాడమీ సంచాలకులు / కార్యదర్శి ఆదేశాల ప్రకారం 2023 సంవత్సరానికి ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డుకు జిల్లాలోని ఆశావహులైన ఉపాధ్యాయులు ఈ నెల 5వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 20, 2025న జారీ చేయబడిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తు ఫారం తగు నిబంధనలు, షరతులతో జతచేయబడిందని, ఆసక్తి గల అభ్యర్థులు జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మొదటి అంతస్తు ఎఫ్-5లో గల మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో సంప్రదించి ఉచితంగా దరఖాస్తు ఫారం పొందవచ్చని, ఇతర వివరములకు 8555841417 నంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు

నేరాల నియంత్రణలో పోలీస్ జాగిలాల పాత్ర కీలకం

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్
- కమిషనరేట్ కు మూడు పోలీస్ జాగిలాలు

శెనార్తి మీడియా, మంచిర్యాల / గోదావరిఖని :

నేరాల నియంత్రణలో, నార్కోటిక్, ఎక్స్‌ప్లోసివ్ గుర్తింపు లో పోలీస్ జాగిలాల పాత్ర చాలా కీలకమని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఏడాది పాటు శిక్షణ పొందిన 24వ బ్యాచ్‌కి చెందిన జాగిలాలు శుక్రవారం పాసింగ్ అవుట్ పరేడ్ పూర్తి చేసుకున్నాయి. ఇందులో మూడు జాగిలాలు నార్కొటిక్ డాగ్ (జెస్సి) గంజాయి, మత్తు పదార్థాల గుర్తింపు లో, స్నిపర్ డాగ్ (రైడర్) ఎక్స్‌ప్లోజివ్ గుర్తింపు లో, ట్రాకర్ డాగ్ (టైసన్) వివిధ రకాల నేరాలకు పాల్పడిన నిందితులను గుర్తించడం ప్రత్యేక శిక్షణ పొందాయి. వీటిని రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు శనివారం పంపించారు. డాగ్స్ , డాగ్స్ హాండ్లర్స్ శనివారం రామగుడం సీపీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు . నేరాల నియంత్రణలో పోలీసులకు జాగిలాలు ఎంతో సహకరిస్తాయని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరం జరిగిన చోట పరిసరాల్లో వాసన చూసి నిందితులు, అనుమానితులను, నేరస్తులను త్వరగా గుర్తించడానికి జాగిలాలను ఉపయోగించడం జరుగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి పట్టుకోవడంలో, ఎక్స్‌ప్లోజివ్స్, బాంబులను గుర్తించిన విధంగానే డ్రగ్స్, గంజాయిని ట్రేస్ చేసేందుకు ఈ నార్కోటిక్ స్నిఫర్ డాగ్స్ కీలక పాత్ర ఉంటుందని సీపీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, ఏ ఆర్ ఏసీపీ పి ప్రతాప్, ఆర్ ఐ లు వామనమూర్తి, శ్రీనివాస్,మల్లేశం, సంపత్, సీసీ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

తూకంలో మోసం..ప్రశ్నించిన రైతుపై దాడి

- వాహనాన్ని నిర్బంధించిన మిల్లు యజమాని
- ఆత్మహత్యకు యత్నించిన రైతు తండ్రి
- పోలీసుల హామీపై ఆందోళన విరమణ

శెనార్తి మీడియా, మంచిర్యాల:

మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలంలోని ఎల్లక్కపేట గ్రామంలో పత్తి తూకంలో మోసాన్ని ప్రశ్నించిన రైతుపై మిల్లు యజ మాని దాడి చేశాడు. అతడు తీసుకువచ్చిన వాహనాన్ని నిర్బంధించిన ఘటన సంచలనం సృష్టించింది.

తూకంలో తేడా ..

బాధితుడు జక్కుల రవి తెలిపిన వివరాల ప్రకారం, తన పత్తిని చెన్నూరు పట్టణంలోని ఓ మిల్లులో తూకం వేయించగా 44.65 క్వింటాళ్లు బరువుగా వచ్చింది. కానీ, మద్దతు ధర తక్కువగా ఇవ్వనున్నట్లు మిల్లు యజమాని చెప్పడంతో అదే పత్తిని ఎల్లక్కపేటలోని ఆదిశంకరాచార్య మిల్లుకు తీసుకెళ్లాడు. అక్కడ తూకం వేయించగా ఒక్కో క్వింటాల్‌కి నర తక్కువగా బరువు చూపించడంతో మోసం జరుగుతోందని రైతు మిల్లు నిర్వాహ కులను నిలదీశాడు. ఈ విషయంపై వాగ్వాదం జరగగా, తూకం రసీదు ఇవ్వకుండా మిల్లు యజమాని రైతుపై దాడి చేశాడు. అంతేకాకుండా, రైతు తీసుకువచ్చిన పత్తి వాహనాన్ని బయటకు వెళ్లనీయకుండా మిల్లులోనే తాళం వేసి నిర్బంధించాడు.

అసహనంతో రైతు తండ్రి ఆత్మహత్యాయత్నం..

రైతు రవిపై దాడి, వాహనాన్ని నిర్బంధించిన విషయాన్ని అతడి తండ్రి జక్కుల పుల్లయ్య పోలీసులకు తెలియజేశాడు. అయితే, స్పందన లేకపోవడంతో ఆసహనంతో పోలీస్ స్టేషన్ ఎదుటే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు.

హామీపై రైతుల వెనుకడుగు...

సమయానికి అప్రమత్తమైన పోలీసులు పుల్లయ్యను అడ్డుకుని, సీఐ రవీందర్‌కు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సీఐ రవీందర్, బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు నిరసన విరమించి వెళ్లిపోయారు. ఈ ఘటనతో పత్తి మిల్లుల్లో తూకాల్లో జరుగుతున్న మోసాలు, రైతులకు న్యాయం కోసం ఎదురవుతున్న అవరోధాలు మరింత స్పష్టమవుతున్నాయి. బాధితులకు న్యాయం జరిగే వరకు ఈ వ్యవహారం మరింత దుమారం రేపే అవకాశముంది.

జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు

శెనార్తి మీడియా, కరీంనగర్: జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను ప్రత్యేక డ్రైవ్ ద్వారా తనిఖీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటరమణ తెలిపారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం – 1994 అమలుకు సంబంధించి జిల్లా సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి స్కానింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు వెల్లడించారు. ఈ బృందంలో గైనకాలజిస్ట్, ప్రోగ్రామ్ అధికారి, మహిళా తహసీల్దార్, మహిళా పోలీస్ అధికారి, సఖి కన్సల్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ తదితరులు ఉంటారని తెలిపారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడే లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే, పరీక్షలు చేసినవారికి, చేయించుకున్నవారికి, ప్రోత్సహించినవారికి చట్ట ప్రకారం మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10 వేల వరకు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. స్కానింగ్ కేంద్రాల్లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ధరల పట్టిక, సరైన రికార్డుల నిర్వహణ ఉండాలని, ప్రతి నెల స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపించాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని స్పష్టంగా తెలియజేస్తూ స్కానింగ్ కేంద్రాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌తో సమన్వ యం చేసుకుని అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. డీటీసీవో డాక్టర్ రవీందర్ రెడ్డి, పీవోడీటీటీ డాక్టర్ ఉమాశ్రీ, డీఐఓ డాక్టర్ సజీదా అతహరి, వివిధ విభాగాల వైద్యులు డాక్టర్ కె. నిర్మల, కల్యాణి, దివ్య, రమా దేవి, ప్రశాంత్ భువన్ ఎన్జీవో సభ్యులు, సిస్టర్ సిరిల్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సుజాత, పీవో ఎంసీహెచ్ డాక్టర్ సనా జవేరియా, హెచ్ఈఈఓ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణలో అసువులు బాసిన అమరవీరులకు నివాళి

శెనార్తి మీడియా,శంకరపట్నం : కేశవపట్నం అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ శంకరపట్నం మండల ఇన్చార్జి కోడూరి మహేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమర వీరుల చిత్రపటాలకు శంకరపట్నం మండల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆడేపు నరసయ్య మాదిగ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దాసరపు భద్రయ్య మాదిగ మాజీ సర్పంచ్ కొంద్ర రాజయ్య, మాదిగ బొజ్జ రవి మాదిగ,దేవునూరి కృష్ణయ్య మాదిగ,అంతడుపుల సతీష్ మాదిగ, చల్లూరి రాజేందర్ మాదిగ బొజ్జ చంద్రమౌళి మాదిగ తదితరులు పాల్గొన్నారు.